# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 307 | వరంగల్ | మంగళవారం, 16 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02





ఐక్యంగా ముందుకు సాగితేనే గౌడ్ సమాజ అభివృద్ధి

2

# అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి

## వరంగల్ ఎంపీ,దిశ కమిటీ ఛైర్పర్సన్ కడియం కావ్య

**పాలకుర్తి వాణి, జనగామ :**

జిల్లా అభివృద్ధి కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు అందేలా అధికారులు కృషి చేయాలని వరంగల్ ఎంపీ,దిశ కమిటీ ఛైర్పర్సన్ కడియం కావ్య అదేశించారు. కలెక్టరేట్లో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలు, పురోగతిపై జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. వ్యవసాయం, అంగన్వాడి,రోడ్లు,పాఠశాలలు,పాడి పరిశ్రమ,మారక ద్రవ్యాల నిషేధం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు పురోగతిపై నివేదిక సమర్పించారు. అనంతరం ఎంపీ కావ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి,అర్హులైన లబ్ధిదారులకు వాటి ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద మంజూరు చేసిన పనులు మూడు నెలల్లో ప్రారంభం కాకపోతే వెంటనే వాటిని రద్దు చేయాలని, వినియోగించిన నిధులను ఎప్పటికప్పుడు పోర్టల్లో నవీకరించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలో పాడి ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోయిందని దాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని




అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పలు అభివృద్ధి సంక్షేమ,కార్యక్రమాల అమలుకు చేస్తున్న కృషిని ఎంపీ,ఎమ్మెల్యే అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్షాలోం,ఆర్డిఓలు గోపిరాం,కిరణ్ ప్రకాష్, జనగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, ఘనపూర్ మున్సిపల్ ఛైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, జనగామ మున్సిపల్ కమిషనర్ చిమ్ముల రాజశేఖర్ రెడ్డి,స్టేషన్ ఘన్పూర్ కమిషనర్ రాధాకృష్ణ, దిశా కమిటీ సభ్యులు కేసిరెడ్డి మాధవి,బక్క శ్రీనివాస్, కొర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.






# WANTED
# విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




పాలకుర్తి వాణి

epaper.palakurthivani.com

2

మన పల్లె.. మన ముచ్చట్లు | మంగళవారం, 16 సెప్టెంబర్ 2026






# ఐక్యంగా ముందుకు సాగితేనే గౌడ్ సమాజ అభివృద్ధి

- **డాక్టర్ బండి సాయన్న గౌడ్**
- **వికారాబాద్ జిల్లా గోపా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

**పాలకుర్తి వాణి, వికారాబాద్ :** గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) ద్వారా గౌడ్ ఉద్యోగులు, అధికారులు, వివిధ రంగాల్లోని ప్రొఫెషనల్స్‌ను ఐక్యం చేసి, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లాలో నిర్వహించిన గోపా సర్వసభ్య సమావేశానికి డాక్టర్ కలాల్ సత్యనారాయణ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ బండి సాయన్న గౌడ్ మాట్లాడుతూ, సుమారు 375 సంవత్సరాల క్రితమే బహుజనులను ఏకం చేసి, సామాజిక సమానత్వం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ స్ఫూర్తితో నేటి తరం ముందుకు సాగాలని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనులను సంఘటితం చేసి గోల్కొండను స్వాధీనం చేసుకుని, సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడని ఆయన పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో గౌడ్ సమాజం ఐక్యంగా పనిచేసినప్పుడే చట్టసభల్లో మన ప్రాతినిధ్యం పెరుగుతుందని, మనకు రావాల్సిన హక్కులు, వాటాలు సాధించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. ఎన్ని కుల, ఉద్యోగ సంఘాల్లో సభ్యులుగా ఉన్నప్పటికీ, గోపాలో సభ్యత్వానికి అర్హత ఉన్న ప్రతి గౌడ్ ఉద్యోగి, అధికారి, ప్రొఫెషనల్ తప్పనిసరిగా సభ్యత్వం తీసుకుని జాతి ఐక్యత, విద్య, ఉద్యోగ, సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రెముల యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, ప్రయత్నం, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ప్రతి మండలానికి చెందిన గౌడ్ ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ ముందుకు వచ్చి మండలాల వారీగా సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తే తక్కువ సమయంలోనే గోపా సభ్యత్వాన్ని విస్తృతం చేయవచ్చని తెలిపారు. మరో రాష్ట్ర ఉపాధ్యక్షులు ముకురాల చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, ముందుగా గౌడ్‌లు ఐక్యమై, అనంతరం యావత్ బహుజన సమాజాన్ని కలుపుకుని ముందుకు సాగితే రాష్ట్ర రాజకీయ, సామాజిక రంగాల్లో బలమైన శక్తిగా ఎదగగలమని అన్నారు. వ్యక్తిగత విభేదాలు, ఇతర సమస్యలను పక్కన పెట్టి ఐక్యత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**వికారాబాద్ జిల్లా గోపా నూతన కమిటీ**

సర్వసభ్యుల సమక్షంలో, వారి ఆమోదంతో వికారాబాద్ జిల్లా గోపా నూతన కమిటీని ప్రకటించారు.

జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ కలాల్ సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గోవింద్ సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్ గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ బండి సాయన్న గౌడ్, వికారాబాద్ జిల్లాలో గోపా సభ్యత్వాన్ని విస్తృతంగా పెంచి, గౌడ్ ఉద్యోగులు, అధికారులు, ప్రొఫెషనల్స్‌ను ఒకే వేదికపైకి తీసుకురావాలని సూచించారు. సమావేశాన్ని గోవింద్ సతీష్ గౌడ్ సమన్వయంతో చక్కగా నిర్వహించగా, గౌండ్ల వెంకటేష్ గౌడ్ సమావేశానికి హాజరైన సభ్యులను ఆహ్వానించి, అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ యల్మకంటి మీరయ్య గౌడ్, జిల్లా గౌడ పెద్దలు బండెప్ప గౌడ్, బాలరాజ్ గౌడ్, నారాయణ గౌడ్, రాజేందర్ గౌడ్, శంకర్ గౌడ్, నర్సింహులు గౌడ్, శ్రీహరి గౌడ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# రబ్బీ అసోసియేషన్ జిల్లా చైర్మన్‌గా పుస్కూరి శ్రీనివాస్ రావు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా రబ్బీ అసోసియేషన్ నూతన చైర్మన్‌గా జిల్లా జడ్పీ మాజీ ఫోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్ రావు ను జనగాం జిల్లా రబ్బీ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌గా ఎన్నికైన పుస్కూరి శ్రీనివాస్ రావు కి కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధికి, రబ్బీ పెంపకందారుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు: కొండ రవి,



అధ్యక్షులు దొంతమల్ల గణేష్, ఉపాధ్యక్షులు మామిండ్ల సోమల్లు, ప్రధాన కార్యదర్శి బాలబోయిన సందీప్, ఆర్గనైజింగ్ కార్యదర్శి రావుల కుమారస్వామి, సంయుక్త కార్యదర్శి జోడు సంతోష్, సంయుక్త కార్యదర్శి మాచర్ల సుష్మిత, కోశాధికారి బాలబోయిన నరేష్, కమిటీ సభ్యులు ఉల్లెంగల మాధవి, ఐలపాక గీత, కొంతం కుమార్, చిట్యాల రఘు, బెల్లంకొండ సాయి కుమార్, మొగులగాని నరేష్, నోముల శ్రీకాంత్, అరకల సతీష్ లను ఎన్నుకున్నారు.



## ఎంపీ కావ్య , ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో

# సేవాదళ్ జిల్లా కమిటీ సభ్యులు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా నూతనంగా ఎన్నికైన సేవాదళ్ జిల్లా కమిటీ అధ్యక్షుడు జాయ మల్లేష్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఎంపీ కడియం కావ్య ని, పాలకుర్తి శాసనసభ సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ని, జనగామ మున్సిపల్ ఛైర్మన్ కడకంచి బాలమణి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నూతన సేవాదళ్ జిల్లా కమిటీ సభ్యులకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జాయ మల్లేష్, ఉపాధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్, ప్రధాన కార్యదర్శి బిర్రు సత్యనారాయణ, మంతెన కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## గోపా ఆధ్వర్యంలో గౌడ వధు, వరుల

# వివాహ పరిచయ వేదిక

**పాలకుర్తి వాణి, కరీంనగర్ :** గోపా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గౌడ వదు వరుల వివాహ పరిచయ వేదిక ఈనెల 26వ తేదీన కరీంనగర్ జిల్లా మాచర్ల గార్డెన్, సప్తగిరి కాలనీ వద్ద నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్ , ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లేశం గౌడ్, కోశాధికారి పరకాల మురళి గౌడ్ తెలిపారు. ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించవలసిన అవసరం లేదని అన్నారు.ఈ అవకాశాన్ని గౌడ వధూవరులు పరిచయ వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341